
మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



# అర్హులందరూ ఓటును నమోదు చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 12, ప్రభాతవార్త:**
జనవరి 1వ తారీఖు నాటికి 18 సంవత్సరాలు నిండి వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, అందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఆర్డీఓ, తహసీల్దార్‌లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం వచ్చే ధరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఫారం 6, 7, 8 పెండింగ్ ధరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. జనవరి 6వ తారీఖున డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయాల్సి ఉంటుందన్నారు. ఓటరు జాబితాకు సంబంధించిన ఆక్షేపణలు, క్లయిమ్స్‌లను జనవరి 22వ తేదీ వరకు స్వీకరించి 2024 ఫిబ్రవరి 2న తేదీ వరకు పరిశీలన పూర్తి చేసి పరిష్కరించాలని సూచించారు. ఫిబ్రవరి 8న ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందన్నారు. ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా ఓటర్ల జాబితా సవరింపులో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులపై పక్కా ప్రణాళికతో చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాధురి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సీపీ శ్వేత



మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందిస్తున్న సీపీ శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాష్ట్ర రోడ్డు రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిం చిన పొన్నం ప్రభాకర్‌గౌడ్ మొదటి సారిగా మంగళవారం కలెక్టరేట్‌కు విచ్చేసిన సందర్భంగా సీపీ శ్వేత మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్స్, ప్యానల్ లాయర్స్‌కు శిక్షణ

**మెదక్ అర్బన్, డిసెంబర్12 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థల ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా సేవాధికార సంస్థ చైర్మన్ లక్ష్మి శారద సూచనల మేరకు శనివారం సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీహెచ్. జితేందర్‌లు మెదక్ కోర్టు ప్రాంగణంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్స్, ప్యానల్ లాయర్స్‌కు చైల్డ్ రైట్స్ విమెన్ యాక్ట్స్, సీనియర్ సిటిజన్స్ యాక్ట్, లేబర్ యాక్ట్స్, లిగల్ సర్వీసెస్, లీగల్ ఎయిడ్, అగ్రికల్చరల్ చట్టాలు, ఫార్మర్ స్కీమ్స్, వాల్టా చట్టం, కౌలు పద్ధతి, భూ యాజమాన్య హక్కులు, యాసిడ్ అటాక్‌స, నాల్స స్కీమ్ ఫర్ ఉమెన్, లీగల్ సర్వీసెస్ టు విక్టిమ్ ఆఫ్ యాసిడ్ అటాక్స్, ప్యానల్ లాయర్‌స యొక్క డ్యూటీ, ఇతర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్స్, ప్యానల్ లాయర్స్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్స్, ప్యానల్ లాయర్స్‌కు

# ఈ-కేవైసీకి ఎలాంటి కాల పరిమితి లేదు

## -జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**మెదక్ అర్బన్, డిసెంబర్12 ప్రభాతవార్త:**
జిల్లాలో గ్యాస్ వినియోగదారులకు ఈ-కేవైసీకి ఎలాంటి కాల పరిమితి లేదని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ-కేవైసీ అనేది సర్వసాధారణ ప్రక్రియ అని, ఈ ప్రక్రియ ఏ ఇతర ప్రభుత్వ కార్యక్రమానికి సంబంధం లేదని, ప్రభుత్వం ఏ కార్యక్రమ మొదలుపెట్ట దలచిన ఆయా వినియోగదారులకు ఆధార్‌తో ఉంటే సరిపోతుందని, జిల్లాలో గ్యాస్ వినియోగదారులకు 98 శాతం ఆధార్ లింక్ ఉందన్నారు. ఈ విషయంలో పుకార్ల వలన గందరగోళానికి గురి కావొద్దని, ఎలంటి పుకార్లు నమ్మవద్దని తెలిపారు.

# టెండర్లు పట్టు-డబ్బులు ఎగ్గొట్టు



ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయ పరిసరాలు



ఏడుపాయల కార్యాలయంలో టెండర్లు నిర్వహిస్తున్న దృశ్యం

**-గుత్తేదార్ల ఇష్టారాజ్యం**
**-చోద్యం చూస్తున్న అధికారగణం**
**-ఏండ్లుగా వసూలు చేయని అధికారులు**
**-వ్యక్తులను మార్చి టెండర్లలో పాల్గొంటున్న డిఫాల్టర్లు**
**-అమ్మవారికి శఠగోపం పెడుతున్న విక్రయ గుత్తేదారులు**

**పాపన్నపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త:**
నాలుగు వేల చీరలు ఇచ్చారంట,దేవుడి సొమ్ము దయ్యాల పాటున్న తీరుగా ఉంది ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ దేవాదాయ ధర్మాదాయ శాఖ టెండర్ దారుల తీరు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయానికి ఆరేళ్ల కాలంలో గుత్తేదారులు 96లక్షల 62వేల 5వందల రూపాయల సొమ్మును కొందరు గుత్తేదారులు చెల్లింపులు చేయకుండా శఠగోపం పెట్టినట్లు ఆలయ రికార్డులు ధృవీకరిస్తున్నాయి. భక్తుల కోరికల తీర్చే కొంగుబంగారు తల్లిగ విరాజిల్లుతున్న ఏడుపాయల వనదుర్గా భవాని దేవి క్షేత్రం దర్శనానికి తెలంగాణతో పాటు ఇరుగు పొరుగున ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తూ ఉంటారు. తెలంగాణలోనే రెండవ అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన ఏడుపాయల జాతర మహాశివరాత్రి నుంచి మూడు రోజుల పాటు జానపదుల జాతర కొనసాగుతుంది. జాతరలో 4 రాష్ట్రాల భక్తులు లక్షలాధిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. ప్రతి సంవత్సరం జాతర నుంచి జాతర అనంతరం కొబ్బరి కాయలు, ఒడిబియ్యం, తలనీలాలు తదితర విక్రయాలలతో పాటు కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకునే హక్కుల కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఓపెన్ టెండర్లను పిలుస్తుంటారు. టెండర్లలో అధికం మొత్తంలో పాటు పాడిన గుత్తేదారులకు పాట పాడిన 24 గంటల్లో సంగ సొమ్మును చెల్లించి మిగతా సొమ్ము 3నెలలకు ఒక సారి రెండు మార్లు చెల్లించి తాము కైవం చేసుకున్న విక్రయాలు, ప్రోగు చేసుకునే హక్కులను పొందుతారు. గత కొన్ని సంవత్సరాలుగా నిబంధనలకు నీళ్లొదులుతూ టెండర్లు పట్లు... డబ్బులు ఎగొట్టు అన్న తీరుగా గుత్తేదారులు వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఆలయానికి కోట్ల రూపాయల మేర సొమ్ములు పరులపాలు కావడమే కాకుండా సంబంధిత అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో గుత్తేదారుల ఆడిందే ఆటగా పాడిందే పాటగా కొనసాగుతోంది. సొమ్మును ఎగొట్టిన గుత్తేదారులే తమ అనుకూలమైన వ్యక్తుల పేర్లతో టెండ్లు పొందుతూ మరో మారు ఆధికార, పాలక మండలిని మచ్చిక చేసుకుని ఆలయానికి శఠగోపం పెడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి.

**-నిబంధనలు ఇలా..చెల్లింపులు లేవు ఎలా...**
దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే ఓపెన్ టెండర్లు ప్రతి ఏటా నిర్వహిస్తూ ఉంటారు. టెండర్ల ద్వార వచ్చిన సొమ్ము ఆలయ దేవాలయ ధర్మాదాయ శాఖ బ్యాంక్‌లలో జమ చేసి ఆలయ అవసరాల నిమిత్తం సిబ్బంది వేతనాల కోసం వాడుకునే వెసలు బాటు దేవాలయ దర్మాదాయ శాఖ కేటాయించింది. అయితే ఓపెన్ టెండర్ల ద్వార వివిధ హక్కులను సొంతం చేసుకున్న గుత్తేదారులు కేవలం టెండర్ కైవసం చేసుకున్న సమయంలో కొంత మొత్తం చెల్లింపులు చేసి ఆలయ అధికారులు, పాలక మండలిలను మచ్చిక చేసుకుని సొమ్ములు చెల్లించకుండా దాట వేస్తూ వారికి కేటాయించిన సమయాన్ని దాట వేస్తూ కాలయాపన చేసి తిరిగి టెండర్లు నిర్వహించే వరకు సొముమను చెల్లించకుండా తమ అనుకూల వ్యక్తుల ద్వార టండర్లలో పాల్గొంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ టెండర్ దారుడైనా టెండర్ ద్వార హక్కును పొందిన వెంటనే ఒక ప్రభుత్వ ఉద్యోగి పూచికత్తుతో పాటు వ్యక్తిగత బ్యాంక్ చెక్కును సమర్పించాల్సి ఉంటుంది. కానీ నిబంధనలను తుంగలో తొక్కి వారు నచ్చిన ప్రకారం వ్యవహరిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెల్లింపులు చేయకుండా లయానికి కుచ్చుటోపి పెడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి.

**-బకాయి సొమ్ములు ఇలా చర్యలు లేవేలా...**
గత ఆరేళ్లుగా 99 లక్షల 82వేల 5వందల రూపాయలు 11 మంది గుత్తేదారులు బకాయిలు చెల్లించుకుండా అమ్మవారి ఆలయానికి కుచ్చుటోపి పెట్టినట్లు ఆలయ రికార్డులలో నమోదు అయింది. ఇందులో లక్ష యాభై అయిదు వేల రూపాయల ఒకరు కాగా మరొకరు 38లక్షలు, ఇంకొకరు 30లక్షల 31వేలు, మరొకరు 24లక్షల 21వేల 5వందలు, మరొకరు 2లక్షల 50 వేలు, ఇంకొకరు 2లక్షల 75వేల, 50వేల రూపాయల చొప్పున 9 మంది బకాయిలు చెల్లించకుండా సమయాన్ని దాటవేస్తున్నారు. అంతే కాకుండా నిబంధనలకు విరుద్దంగా బకాయి ఉన్న వారికే మళ్లీ టెండర్‌లలో పాల్గొని మళ్లీ బకాయిలు రికార్డు ద్వార తెలసింది.

**-4వేల చీరలు ఇచ్చాం..7లక్షలు రావాలి...**
దైవ దర్శనం కసం విచ్చేసిన విఐపిలకు సంవత్సరంలో నాలుగు వేల చీరలు గుత్తేదారులు ఆలయ అధికారులకు అందివ్వడం వలన 7లక్షల రూపాయలు రావాల్సి ఉందనడం భక్తులకు ఆశ్యర్యానికి గురి చేస్తోంది. ఏడుపాయల ఆలయ దేవాదాయ ధర్మాదాయ శాకకు సుమారు కోటి రూపాయల మేర బకాయిలు ఉన్నాయని, సదరు గుత్తేదారులు చెల్లింపులు చేయకుంటే నోటీసులు ఇచ్చి కేసులు నమోదు చేస్తామని ఇఓ మోహన్‌రెడ్డి తెలిపారు.

# అధైర్యపడొద్దు..అండగా ఉంటా : మాజీ మంత్రి హరీష్ రావు

**జహీరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ శ్రేణులు అధైర్యపడాల్సిన అవసరం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని పివిఆర్ గార్డెన్‌లో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అధ్యక్షతన నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తల కృతజ్ఞత సభను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీష్‌రావు మాట్లాడుతూ కొనింటి మాణిక్‌రావును ఎమ్మెల్యేగా రెండవ మారు అవకాశం కల్పించిన కార్యకర్తలకు మాజీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పంచాయితీ, మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు కష్టపడి బిఆర్ఎస్ గెలుపుకు తమ వంతు కృషి సల్పాలన్నారు. ఉద్యమాలు చేసి సాధించిన తెలంగాణలో గత 10 సంవత్సరాలలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హామీలు అమలయ్యేలా చూడాలని సూచించారు. హామీల అమలులో కాంగ్రెస్ విఫలమయితే బిఆర్ఎస్ శ్రేణులు ప్రజల తరఫున పోరాటం చేయాలన్నారు. పార్టీ శ్రేణులకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మాట్లాడుతూ తనకు రెండవ మారు శాసన సభ మెట్లు ఎక్కేలా ఆశ్వీరించేలా కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు, అవకాకం కల్పించిన మాజీ మంత్రి హరీష్‌రావులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ తన్వీర్, ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం, మాజీ మున్సిపల్ చైర్మన్లు, జడ్పీటిసి సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపి అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు,నాయకులు, పాల్గొన్నారు.



బిఆర్ఎస్ కృతజ్ఞత సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్‌రావు

## అధికారులు ప్రజలతో మమేకమై పని చేయాలి

### -రవాణ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
అధికారులు ప్రజలతో మమేకమై పని చేయాలని రవాణ, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం మారిందని ప్రజల్లో కూడా మార్పు వచ్చిందని ప్రభుత్వ అధికారుల పనితీరు కూడా మారాలన్నారు. చిత్తశుద్ధితో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి సరోజ, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మె



పోస్టాఫీసు ముందు నిరవధిక సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు

**జహీరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:**
పట్టణంలోని పోస్టాఫీసు కార్యాలయం వద్ద తపాల ఉద్యోగులు మంగళవారం నిరవధిక సమ్మెకు పూనుకున్నారు. ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ పిలుపు మేరకు జాతీయ జిడిఎస్, పిజెసిపి సంఘం ఆధ్వర్యంలో తపాల ఉద్యోగులు ఆందోళన చేశారు ఈ సందర్బంగా ఉద్యోగులు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల కోసం కేంద్ర సంఘం న్యాకులు గతంలో పోరాటం చేసిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు సమ్మె చేయడం అనివార్యమయిందన్నారు.

## చెరువు కట్టపై అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**వెల్దుర్తి, డిసెంబర్12 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మాసాయిపేట రామప్ప చెరువు కట్టపై ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, కుటుంబీకుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన గజ్జెల నాగభూషణం, సిద్ధమ్మ దంపతుల కుమారుడు గజ్జల గణేష్ (24) అనుమానాస్పద స్థితిలో మాసాయిపేట రామప్ప చెరువు కట్టపై మృతి చెంది ఉన్నట్లు గమనించారు. గణేష్ శనివారం ఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవ పడి వెళ్లిపోయినట్లుగా గణేష్ తండ్రి నాగభూషణం తెలిపారు. తండ్రి నాగభూషణం, సిద్ధమ్మలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కొడుకు గణేష్ ఎలా మృతి చెందాడో తెలియడం లేదని తల్లిదండ్రులు రోధించారు.

## తెలంగాణ ఉద్యమకారుల మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**హత్నూర డిసెంబరు 12: ప్రభాతవార్త:**
తెలంగాణ ఉద్యమకారుల సంఘం హత్నూర మండల నూతన కార్యావర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం ఉపాధ్యాక్షులు బట్టు మారుతీ రాజు తెలిపారు. మంగళవారం హత్నూర మండలం దౌల్తాబాద్ సమీపంలో నిర్వహించిన హత్నూర మండల తెలంగాణ ఉద్యమాకరుల సమావేశంలో నూతన కార్యావర్గంను ఎన్నుకొని భవిష్యత్తు కార్యాచరణపై చర్చించినట్లు ఆయన తెలిపారు. ఉద్యమకారులకు లభించాల్సిన హక్కులు, ప్రయోజనాల కొరకు కార్యాచరణ రుపోందించి ముందుకు సాగనున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యమసమయంలో చేసిన పోరాటలకు తగిన ప్రతిపలం లభించలేదని అన్నారు. తమ హక్కుల సాధనకు నూతన కమీటిని ఏన్నుకున్నట్లు మారుతీరాజు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల హత్నూర మండల సంఘం గౌరవ అధ్యక్షులుగా దేవేందర్‌రావు, అధ్యక్షునిగా చెన్న నర్సింలు,ఉపాధ్యాక్షునిగా బట్టు మారుతీరాజు, ఇంద్రసేనారెడ్డి,ప్రధానకార్యాదర్శిగా పి.నరేందర్, సహయకార్యాదర్శిగా బేగరి మల్లేశం.ప్రచారకార్యదర్శిగా సురేష్‌గౌడ్,కోషాదికారిగా బి.సురేందర్‌రెడ్డి, సహయ కోషాదికారిగా ఎస్.శంకర్,ఆర్గనైజింగ్ సెక్రెటరిగా పుసల శ్రామణ్, సహయకార్యదర్శిగా దూడి పోచయ్య,కార్యవర్గ సభ్యులుగా ఎం.డి. గౌసోద్దిన్, పి.రాజీవ్‌గాంధీ,అశోక్,వెంకటేష్,హబీబ్ బాబ,బి.నర్సింలు, మల్లేశం,విరేశంలను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.



నూతనంగా ఎన్నికైన ఉద్యకారుల సంఘం కార్యవర్గం

## మాజీ సిఎం కెసిఆర్‌ను పరామర్శించిన నర్సాపూర్ ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే

**నర్సాపూర్, డిసెంబర్ 12.ప్రభాతవార్థ:**
హైద్రాబాద్ లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి లు కలిసి యశోద ఆసుపత్రికి వెళ్ళి మాజీ సిఎం కెసిఆర్ ను పరామర్శించారు.ఈ సందర్బంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డిలు మాజీ సిఎం కెసిఆర్ ఆరోగ్య పరిస్థితులను వారు అడిగి తెలుసుకున్నారు.



హైద్రాబాద్ లోని యశోద ఆసుపత్రిలో మాజీ సిఎం కెసిఆర్ ను పరామర్శిస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**పాపన్నపేట, డిసెంబరు 12, ప్రభాతవార్త:**
విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కొత్తపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎఎస్ఐ గాలయ్య కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గౌరీ గారి అనంతరాములు (62) మంగళవారం ఉదయం రోజు వారి పనుల్లో భాగంగా పొలం వద్దకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. అనంత రాములు కుమారుడు తండ్రికి ఫోన్ చేసినా ప్రయోజనం లేకపోవడంతో తిరుపతిని పొలం వద్దకు పంపగా అనంతరాముఉలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పడి ఉన్నట్లు గ్రహించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ గాలయ్య పేర్కొన్నారు.

## తగ్గిన జహీరాబాద్ డిపో ఆదాయం

**జహీరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మహిళలకు ఉచిత ప్రయాణంతో జహీరాబాద్ డిపో ఆదాయం గణనీయంగా పడిపోయింది. డిపోకు ఆదాయం తగ్గినా డిపోలో మాత్రం మహిళలతో కిక్కిరి ఉంటోంది. జహీరాబాద్ డిపో మేనేజర్ వెంకట సూర్యనారాయణ కథనం ప్రకారం గతంలో రోజుకు 14 నుంచి 16 లక్షల రూపాయల వరకు ఆదాయం వచ్చేదన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడంతో డిపోకు రోజుకు 10 నుంచి 12 లక్షల వరకు మాత్రమే ఆదాయం లభిస్తోందన్నారు. రోజు వారిగా డిపోకు 4 లక్షల ఆదాయం నష్టం వస్తోందని ఆయన తెలిపారు. ఉచిత ప్రయాణం కల్పించిన తర్వాత మహిళలు ఆర్టీసి బస్సును ఆదరిస్తున్నారని, ఫలితంగా డిపో మహిళలతో కిక్కిరిసి పోతోంది. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తగు సౌకర్యాలు కల్పిస్తున్నామని డిపో మేనేజర్ పేర్కొన్నారు.



జహీరాబాద్ బస్‌డిపోలో మహిళల రద్దీ

# అయ్యప్ప స్వామిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయి : ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



మోండా మార్కెట్‌లో పూజలు చేస్తున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, డిసెంబర్ 12 ప్రభాతవార్త: అయ్యప్ప స్వామి వారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం మోండా మార్కెట్‌లో మధుసూదన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప మహాపడి పూజ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, మాజీ కార్పోరేటర్ ఆకులరూప హరిక్రిష్ణ, బిఆర్ఎస్ నాయకులు తలసాని రవిందర్ యాదవ్, స్కైలాబ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే తలసానికి అభినందనలు తెలిపిన అధికారులు..** సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా 3వ సారి బారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా హౌజింగ్ అధికారులు వెంకటదాస్ రెడ్డి, గంగాధర్, మాజీ కార్పోరేటర్ శేషుకుమారి, బిఆర్ఎస్ నేతలు బాల్ రెడ్డి, ఆర్.సి.పటేల్, యాదగిరి, శ్రీనివాస్, సింగ్‌లు మంగళవారం మాజీ మంత్రి తలసాని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# ఉచిత బస్సు సౌకర్యంతో ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మహిళలు

కూకట్‌పల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల సమయంలో ప్రకటించిన 6 గ్యారంటీలను ఒకొక్కటిగా అమలు చేస్తున్న క్రమంలో మొట్టమొదటగా ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం పట్ల పలువురు కూకట్‌పల్లికి చెందని మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుర్గారాణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిని నిజం చేస్తూ మహిళలు రాష్ట్ర పరిధిలో ఎక్కడికైనా ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ఏర్పాటు చేసినందుకు సంతోషంగా ఉందని అన్నారు. మహిళలందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని పెరుగుతున్న బస్సు చార్జీల వల్ల ఇబ్బందులు పడుతున్న నిరుపేద మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళలు ఈ సందర్భంగా చాలా సంతోషంగా ఉన్నారని పేర్కొంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రాన్స్‌జెండర్‌ను పరామర్శించిన ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్



అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 12ప్రభాతవార్త: ట్రాన్స్ జెండర్ వ్యక్తుల హెల్త్ కేర్ సేవల కింద 23ఏళ్ల ట్రాన్స్-మేల్, సోంపల్లిసోని (యశ్వంత్ కుమార్)ను శాశ్వత పురుష పరివర్తన కోసం ఉస్మానియా ఆసుపత్రిలో మొదటి దశ ప్రక్రియగా లాపరోస్కోపిక్ అసిస్టెడ్ వెజినల్ హిస్టెరెక్టమీ చేయించుకున్నాడు. లింగ డిస్పోరియాతో పుట్టినప్పుడు ఆసైన్డ్ ఫిమేల్‌గా నిర్ధారణ అయిన తర్వాత ఎండ్రోక్రినాలజీ బృందం టిజి వ్యక్తికి హార్మోన్ రిప్లేస్‌మెంట్ థెరపీని అందించారు. పేట్లబుర్జులోని మహాత్మాగాంధీ మెటర్నటి ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ మాలతి నేతృత్వంలోని ప్రసూతి, స్త్రీ జననేంద్రియ బృందంతో వైద్యులు మల్లికార్జున్, అనస్థీసియా బృందం అధిపతి డాక్టర్ పాండునాయక్, పావని, మాధవి, బాలాజీతోపాటు నర్సింగ్, సపోర్టింగ్ స్టాఫ్ టిజిలు, నర్సింగ్‌లు టిజి వ్యక్తి నుండి సరైన సమాచార సమ్మతిని నిర్ధారించిన తర్వాత ట్రాన్స్‌మేల్‌కు శస్త్రచికిత్సను విజయవంతం చేశారు. ప్రస్తుతం ట్రాన్స్-మేల్ రోగి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. చికిత్స పొందుతున్న రోగిని ఉస్మానియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ బి.నాగేందర్ తన వైద్య బృందంతో కలిసి వచ్చి పరామర్శించారు. రోగి కోలుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సాధారణ భాధ్యతతోపాటు అటువంటి ప్రత్యేకమైన విధానాలను నిర్వహించడంలో అన్ని వైద్య బృందాలను డాక్టర్ బి.నాగేందర్ అభినందించారు.

# వందలాది మందికి అన్నప్రసాద వితరణ



అన్నప్రసాదం వడ్డిస్తున్న అధ్యక్షులు మడిపడిగ శ్రీనివాస్, బాల్‌రాజ్ సేట్

తార్నాక, డిసెంబర్ 12 ప్రభాతవార్త: అమవాస్యను పురస్క రించుకొని మంగళవారం లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లాలాపేట్ రామ్ థియేటర్ వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 500 మందికి పైగా మందికి అన్నప్రసాదం వడ్డించారు. అంతకు ముందు వాసవి మాతకు ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మడిపడిగ శ్రీనివాస్ మాట్లాడుతూ లాలపేట్ ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో సంఘం అభివృద్ధి, సంక్షేమంతో పాటు నిరుపేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతి అమావాస్య రోజు వందలాది మందికి అన్నప్రసాదం వడ్డిస్తామని మడిపడిగ శ్రీనివాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పందిరి సాంబశివరావు, కోషాదికారి ఎనిశెట్టి భాస్కర్, గౌరవ అధ్యక్షులు నేతిరాములు గుప్త, మాజీ అధ్యక్షులు ఎనిశెట్టి కృష్ణ, రవిప్రకాష్, బాల్‌రాజ్ సేట్, నంగూరి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాజు, విఠల్ పాల్గొన్నారు.

# అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాలేరు

**మాజీ సిఎం కెసిఆర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే, కార్పోరేటర్**




హైదరాబాద్, డిసెంబరు 12 ప్రభాతవార్త: అమావాస్య పురస్కరించుకుని అంబర్‌పేట డివిజన్ ప్రేమ్ నగర్‌లో ఆర్యవేశ్య సంఘం మంగళవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, అంబర్‌పేట కార్పోరేటర్ ఇ.విజయ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారు అంబర్‌పేట డివిజన్‌లో బిఆర్ఎస్ నాయకుడు నజై ముదిరాజ్ నిర్వహించిన అయ్యప్ప పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పుణ్య కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పోరేటర్ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ త్వరగా కోలువాలని భగవంతుడిని ప్రార్ధిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లవంగు ఆంజనేయులు, లింగారావు, మల్లేష్‌యాదవ్, మహేష్ ముదిరాజ్, ధరం, తిరుపతి, నాగరాజు, కాంతు, సంతోష్‌చారి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేతలను ప్రోత్సహించాలి : రష్మీ ఠాకూర్

హైదరాబాద్, డిసెంబరు 12,ప్రభాతవార్త: చేనేతను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలని ఇండి యన్ సిల్క్ గ్యాలరీ ఎగ్జిబిషన్‌లోని వస్త్రాలు మగువల మనసును దోచుకునేలా ఉన్నాయని మిస్ ఏషియా ఇంటర్నేషనల్ నటి రష్మి ఠాకూర్ పేర్కొన్నారు. శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరుతో ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్‌ను రష్మీఠాకూర్ సందర్శించారు. నాణ్యమైన చీరలకు చిరునామాగా ఇండియన్ సిల్క్ గ్యాలరీ అని పేర్కొన్నారు. ఎగ్జిబిషన్‌లోని చీరను చూసి చేనేత కళాకారుల ప్రతిభను ప్రశంసించారు. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు 70స్టాల్స్ ఏర్పాటు చేశామని నిర్వాహాకులు వినయ్‌కుమార్, శ్రీనివాస్‌రావు తెలిపారు. చెందేరి, జార్ఖాండ్, ఇక్కత్, పోచంపల్లి, నారాయన్‌పేట్, బెనారస్, కోల్‌కతాకు చెందిన విభిన్నమైన అరుదైన చీరలను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 14వరకు ఈఎగ్జిబిషన్ వినియోగదారులు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.




వాసవి కాలనీలో పూజలు చేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత, సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్‌గుప్త తదితరులు

# ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే లాస్య

కంటోన్మెంట్, డిసెంబర్ 12 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా, జీవించాలని స్వామి వారిని వేడుకున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత తెలిపారు. అమావాస్యను పురస్కరించుకొని మంగళవారం కంటోన్మెంట్ 5వ వార్డులోని వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలు, అన్నదాన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఆకలి మంటలతో అలమటిస్తున్న పేద ప్రజలకు అన్నదానం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్‌గుప్త, బిఆర్ఎస్ నాయకులు నివేధిత, పనస సంతోష్, వాసవి సేవా సమితి ప్రతినిధులు సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌ను అభినందించిన దళిత రత్న రవి

కంటోన్మెంట్, డిసెంబర్ 12 ప్రభాతవార్త: వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌ను కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన దళిత రత్న అవార్డు గ్రహిత దర్గా రవికుమార్ మంగళవారం వికారా బాద్ ఎమ్మెల్యేగా విజయం సాధించినందుకు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# భద్రకాళి సమేత వీరభద్రస్వామి వీధి పళ్లేం మహోత్సవం



ఆవ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

బేగంపేట్, డిసెంబర్ 12 ప్రభాతవార్త: లోక కల్యాణం కోసం భాగ్యనగరంలోనే తొలిసారిగా శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి వీధి పళ్ళేం మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి ఆరాధ్య జనసేవా వాహిని ట్రస్టు చైర్మన్ తాడికొండ విజయ్‌కుమార్ తెలిపారు. బేగంపేట్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మట్లాడుతూ సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో ఈనెల 14న నుండి ఆదావారం 17వరకు నాలుగు రోజుల పాటు వీధిపళ్ళేం అత్యంత శోభాయమానంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కల్యాణాలు, సాంస్కృతిక కార్యాక్రమాలు, సంగీత విభావరి, సాంఘీక సేవా కార్యాక్రమాలు ఉంటాయన్నారు. ఉచిత వైద్య శిబిరాలు, రక్తదానం శిబిరాలు కార్యాక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. సుధాకర్ గుప్త, కైలాష్, శిశిభూషణ, శశిధర్, యమునా పాఠక్, దుర్గాప్రసాద్, శివకుమార్, సంజీవరావు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలి: ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, నవంబరు 12 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. మంగళవారం చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్త ఆధ్వర్యంలో స్థానిక వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు ప్రొద్దుటూరి నరసింహారావు, సింగారపు రమేశ్, పులిహోర వితరణ శుభమస్తు శ్రీనివాస్, పెరుగు అన్నంను తొడుపునూరి రవీందర్ అందించగా కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చేపూరి లక్ష్మణ్, కోశాధికారి సిహెచ్.శ్రీనివాస్, అదనపు కార్యదర్శి ఏ.బాలకుమార్, ప్రాజెక్టు చైర్మన్ టి.రవీందర్‌గుప్త, సభ్యులు పల్లెర్ల రమేశ్, భిక్షపతి, కెవి.ప్రసాద్, పల్లెర్ల రాజయ్య, నీలా శ్రీధర్ పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు



తెలంగాణ రాష్ట్ర మంత్రి అనసూయ (సీతక్క) ను కలిసి వినతీ పత్రం అందజేస్తున్న ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్ నాయకులు.

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 12, ప్రభాతవార్త : నూతనంగా తెలంగాణ రాష్ట్ర మంత్రిగా పదవి భాద్యతలు చేపట్టిన దాసరి అనసూయ సీతక్కను తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్ 327 ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి ఇనుగాల శ్రీధర్ మర్యాద పూర్వకంగా కలిశారు. యూనియన్‌లోని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఎన్‌పిడిసిఎల్ కంపెనీల అధ్యక్షులు మహేంద్రరెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, రమేష్, బుచ్చయ్య, రామ్‌చందర్, వేణుగోపాల్ రెడ్డి, యస్‌పిడిసిఎల్ నాయకులు జగన్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

**సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సంబంధించి ప్రత్యేక సదస్సు నేడు**

చిక్కడపల్లి, డిసెంబరు 12 ప్రభాతవార్త: నిరుద్యోగ యువతీ యువకులకు సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సంబంధించి దరఖాస్తు చేసుకునే అంశంపై అశోక్‌నగర్‌లోని సోసిన్ ఐఏఎస్ అకాడమి ఆధ్వర్యంలో ప్రత్యేక అంశంపై సదస్సును 13న నిర్వహిం చబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత్రి సోసిన్ రేవెళ్ల వివరించారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయవలసిన వివరణాత్మక దరఖాస్తు చేసుకునే అంశంపై రిటైర్డ్ అదనపు డీజీపీ జెహెచ్‌పి.రాజు ప్రసంగిస్తారని వివరించారు.

# తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి



కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 12, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాష్పాక యాదగిరి పేర్కొన్నారు. మంగళవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఎంబీసీ కులాల అధ్యక్షుడు సాంద్రపల్లి వెంకటయ్య నోవాఫార్మా అధినేతలచే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా బాషిపాక యాదగిరిని సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తూందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో అన్నివర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరగనుందని స్పష్టం చేశారు.

# తిరుమల సన్నిధిలో పూజలు చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు



కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 12, ప్రభాతవార్త : తిరుమలలోని శ్రీ వేంకటేశ్వరస్వామిని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావుతో కూకట్‌పల్లి నియోజకవర్గంకు చెందిన కార్పోరేటర్లు డివిజన్ అధ్యక్షులు కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు మందడి శ్రీనివాసరావు, ముద్దం నరసింహా యాదవ్, జూపల్లి సత్యనారాయణ, సతీష్‌గౌడ్, దొడ్ల వెంకటేష్‌గౌడ్, మాధవరం రాజేశ్వరరావు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

# నిరుపేదలకు అల్పహారం అందచేస్తున్న భజరంగ్‌సేనా ప్రతినిధులు



బేగంబజార్, డిసెంబర్ 12ప్రభాతవార్త: కార్తీక మాస అమావాస్యను పురస్కరించుకుని మంగళవారం తెలంగాణ భజరంగ్‌సేనా ఆధ్వర్యంలో వివిధ ఆసుపత్రుల వద్ద నిరుపేదలకు అల్పహారాన్ని అందచేశారు. ఈసందర్భంగా తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి నిరుపేదలను ఆదుకోవాలన్నారు. వివిధ జిల్లాల నుంచి వైద్యం కోసం వచ్చే నిరుపేదలకు తమ వంతు సహాయ సహకారాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా, శ్రీనివాస్‌గుప్త, మనోజ్, నరేష్, రాఘవ కుమార్, నందు, ఎర్రం శ్రీనివాస్, గణేష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వంజరి కులస్తుల సంక్షేమం కోసం గోపినాథ్ ముండే చేసిన సేవలు గొప్పవి

వంజరి సంఘం ప్రతినిధులు



దివంగత మాజీ ఉపముఖ్యమంత్రి గోపినాథ్ ముండే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వంజరి సంఘం ప్రతినిధులు

తార్నాక, డిసెంబర్ 12 ప్రభాతవార్త: వంజరికులస్థుల సంక్షేమం కోసం మహరాష్ట్ర మాజీ దివంగత ఉప ముఖ్య మంత్రి గోపినాథ్ రావు ముండే చేసిన సేవలు ఎంతో గొప్పవని రాష్ట్ర వంజరి సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. తార్నాకలోని వంజరి సంఘం రాష్ట్ర కార్యాలయంలో గోపినాథ్ ముండే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వంజరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం, కోషాధికారి కాలేరు అమరేందర్ ముఖ్య సలహాదారులు సాల్వేరు ముత్తయ్య, సలహాదారులు కాలేరు రామోజీ, కార్యదర్శి తిందేరు అమర్, పాంద్ర సత్యం, ఆర్గనైజింగ్ సెక్రటరీ కరిపే ప్రవీణ్, సభ్యులు దాత్రిక ధర్మ రవీందర్, దేనుక అనిల్, అముద లక్ష్మణ్‌రావు వంజరి, సాల్వేరు దేవికతో పాఉ వంజరి కులస్థులు పాల్గొన్నారు.

# మధురమైన అక్కినేని పాటలకు అలుపు సొలుపు ఉండదు

జస్టిస్ బి.శేషశయనారెడ్డి



అక్కినేని దర్శక ప్రతిభాపురస్కార స్వీకర్తలతో జస్టిస్ బి.శేషశయనారెడ్డి

రవీంద్రభారతి, డిసెంబరు 12 ప్రభాతవార్త : అక్కినేని సినిమాల్లో మధురమైన ఆణిముత్యాల్లాంటి పాటలకు కొదువే లేదని, అందులో ప్రేమ, విరహ, చలాకి, సందేశాత్మక, జానపద, శాస్త్రీయ సంప్రదాయ తదితర ఎన్నో వైవిధ్య భరితమైనవి ఎన్నటికీ మరిచిపోలేమని, ఆయా పాటలు వింటుంటే అలుపుసొలుపు ఉండనేవుండదని వినసొంపు వీనులవిందుగా మనల్ని ఆహ్లాదపరుస్తాయని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ బి.శేషశయనారెడ్డి అన్నారు. యువకళావాహిని ఆధ్వర్యంలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డా. అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా రవీంద్రభారతి ప్రధాన మందిరంలో వైభవోపేతంగా సంస్థ అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ నిర్వహణలో సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన నిర్వహించబడిన అక్కినేని దర్శక ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సమైక్య ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ బి.శేషశయనారెడ్డి విశిష్ట అతిథులు డా. కె.వి.కృష్ణకుమారి, ఎన్.ఆర్.అనురాధాదేవి, కె.అచ్చిరెడ్డి, జి.వి.నారాయణరావు, పి.జ్యోతి, ఎస్వీ రామారావు తదితరులతో కలిసి ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, ముత్యాల సుబ్బయ్య, అల్లాణి శ్రీధర్‌లను ఘనంగా సత్కరించి అక్కినేని దర్శక ప్రతిభా పురస్కారాలు ప్రధానచేసి ఎంతగానో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణకు సిఎం రేవంత్‌రెడ్డి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మేడి పాపయ్యమాదిగ

సైఫాబాద్, డిసెంబరు 12 ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం సిఎం ఎ.రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంట్‌లో బిల్లు అమలు కోసం కృషి చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) రాష్ట్ర నూతన అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ విజ్ఞప్తి చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిగ, మాదిగ ఉప కులాలను నిర్లక్ష్యం చేసి అభివృద్ధికి ఆమడదూరంలో ఉంచిందని నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం తమ సామాజిక వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం పాపయ్యమాదిగ మాట్లాడుతూ మాదిగ, ఉపకులాల జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులలో అవకాశం కల్పించాలని, అలాగే తమ సామాజిక వర్గానికి చెందిన దామోదర రాజనర్సింహకు ఆరోగ్య శాఖ మంత్రిగా నియమించడాన్ని తాము స్వాగతిస్తున్నామని కాని మా మాల సోదరులకు రెండు మంత్రి పదవులు ఇచ్చిన విధంగా తమకు కూడా మరొక మంత్రి పదివి ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వ హాయంలో తమ సమస్యలను చెప్పుకునేందుకు సిఎం కార్యాలయంలో ఒక్క అధికారి కూడా లేరని, కనీసం ఈ ప్రభుత్వంలోనైనా మాదిగలకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు సంగీతం రాజలింగం, ఎంఆర్‌పిఎస్ గౌరవ అధ్యక్షుడు సంద్రపల్లి వెంకన్న, గుర్రాల శ్రీనివాస్, కేదాసి మోహన్, ఉషారాణి, పందుల సంజీవ, వడిశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : జంపనప్రతాప్



బోయిన్‌పల్లిలో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

అడ్డగుట్ట, డిసెంబర్ 12 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. అమావాస్యను పురస్కరించుకొని మంగళవారం బోయిన్‌పల్లి బాపూజీ నగర్ శ్రీదేవీ నల్లపోచమ్మ దేవాలయం, చిన్నతోకట్ట కట్ట మైసమ్మ ఆలయంలలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపూజీ నగర్ ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రేమ్ ముదిరాజ్, దుర్గయ్య, రామారావు, అజిత్, నర్సింహ్మా, జహింగీర్, మారుతీ గౌడ్, చిన్నతోకట్ట కట్ట మైసమ్మ దేవాలయం ప్రతినిధులు జాజుల విఠల్ రావ్, విజయ లక్ష్మి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

**అన్నదానం చేసిన ముప్పిడి మధుకర్..** అమావాస్యను పురస్కరించుకొని పెద్దతోకట్టలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముప్పిడి మధుకర్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ, దేవాలయం కమిటీ ప్రతినిధులు నంద కిషోర్, ప్రవీణ్ యాదవ్, వెంకట్ రెడ్డి, మంజూల తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు మెడికల్ రిప్రజేంటేటివ్స్ ధర్నా

చిక్కడపల్లి డిసెంబరు 12 ప్రభాతవార్త: మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ పిలుపు మేరకు మంగళవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజేంటేటివ్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేసింది. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.భానుకిరణ్ ఐ.రాజుభట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి జె.వెంకటేశ్, హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్ కార్యదర్శులు కె.జగదీశ్, టి.సతీష్, సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దేశంలోని సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్(ఎస్‌పిఈ) దేశవ్యాప్త ఒక రోజుకు సమ్మెకు డిసెంబరు 20న పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం వెంటనే సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్(సేవల నిబంధనలు) చట్టం-1976కు రక్షణ కల్పించాలని, సేల్స్ ప్రమోషన్ ఉద్యోగుల కోసం చట్టద్ధమైన పని నియమాలను రూపొందించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య ప్రతినిధుల ప్రవేశానికి సంబంధించిన పరిమితులను తొలగించడం, సంస్థలు, వారి హక్కును నిర్ధారించాలన్నారు.

